

కన్నెపల్లి : భీమినిలో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



తాండూర్‌లో మొక్కలు నాటుతున్న ఎంపీపీ ప్రణయ్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
- గ్రామ గ్రామానా హరితోత్సవం



బెల్లంపల్లి : కళాశాల ఆవరణలో మొక్కకు నీరు పోస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



కాసిపేట : దేవాపూర్ ఓరియంట్ మైన్స్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు, ఫారెస్ట్ అధికారులు

బెల్లంపల్లి, జూన్ 19: తెలంగాణ హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలతో భాగంగా పురపాలక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన తెలంగాణ హరితోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ మానస పుత్రిక హరితహారంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్రమంతా హరితహారంగా అయిందంటే అందులో కేసీఆర్ గొప్ప సంకల్పం దాగి ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు షేక్ ఆస్మా, గోసిక రమేశ్, నాయకులు నెలకంటి శ్రీనాథ్, నెల్లి రమేశ్, యాదగిరి, మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య, మేనేజర్ శ్రీనివాస్, ఆర్‌వో భుజంగరావు, ఏఈ సందీప్, టీవో ఆశ్రిత్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, బాలుర ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆవుల అంజయ్య, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

**వేమనపల్లిలో..**

వేమనపల్లి, జూన్ 19 : మండలంలో తెలంగాణ హరితోత్సవాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. వేమనపల్లిలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అల్లూరి లక్ష్మయ్య, ఎంపీవో శ్రీపతి బాపురావు, ఎఫ్ఎస్‌వో రాజేశ్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు సంధ్య, ఈసీ మధు, పంచాయతీ కార్యదర్శులు సిరాజ్, రాజలింగు, అంగన్‌వాడీ టీచర్లు, ఫారెస్ట్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

**తాండూర్‌లో..**

తాండూర్, జూన్ 19 : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో హరితోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభలు నిర్వహించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం అటవీ శాఖ, గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచేసేందు చేసిన కృషి, తద్వారా అడవులు పెరిగిన తీరు, గ్రామాల్లో పెరిగిన పచ్చదనం తీరును వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, సర్పంచ్ పూదరి నవీన్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తాండూర్ సీఐ కే శ్రీనివాసరావు, ఎస్ఐ కే రాజశేఖర్, ఎంపీవో సత్యనారాయణ, ఏపీవో నందకుమార్, మత్స్యకార సంఘం అధ్యక్షుడు కంపెల చిన్నయ్య, ఈజీఎస్ ఎఫ్ఏ పెద్ద బోయిన రాజేశ్వరి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, గంగపుత్ర సంఘం నాయకులు, ఉపాధిహామీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లిలో..**

బెల్లంపల్లిరూరల్, జూన్ 19: తాళ్లగురిజాలలో హరితోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచ్ గాజుల రంజిత ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలందరి భవిష్యత్ కోసం తెలంగాణకు హరితహారం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నారన్నారు. హరితోత్సవం కార్యక్రమాన్ని ప్రజలందరూ ఉత్సాహంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సురేందర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఏదుల లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు గాజుల వెంకటేశ్వర్‌గౌడ్, ఏపీవో అనిల్, ఎఫ్ఏ సుజాతతో పాటు గ్రామానికి చెందిన మహిళలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**మండలంలోని పలు గ్రామాల్లో ..**

మండలంలోని అంకుశం గ్రామంలో సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సర్పంచ్ ఇండ్ల రాజమొగిళి, పంచాయతీ కార్యదర్శి బీ రాజు ఆధ్వర్యంలో హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద అంగన్‌వాడీ టీచర్లతో కలిసి మొక్కలు నాటారు. బోయపల్లి బోర్డ్ నుంచి అంకుశం గ్రామం వరకు గల రోడ్డుపై కూడా పలు చోట్ల మొక్కలను నాటారు. పెర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి కో ఆప్షన్ సభ్యులు అశోక్ గౌడ్ మొక్కలు నాటారు. దుగినేపల్లిలో సర్పంచ్ డోలె సురేశ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సిబ్బందితో కలిసి హరితోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. అన్ని గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా మొక్కలను నాటి హరితోత్సవాన్ని విజయవంతం చేశారు.

**కన్నెపల్లిలో..**

కన్నెపల్లి, జూన్ 19 : రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం కన్నెపల్లి, భీమిని మండలాల్లో హరితోత్సవం కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. భీమిని రైతు వేదికలో ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోనగిరి నిరంజన్ గుప్తా, మండల ప్రత్యేకాధికారిని ఫణిందర్‌రావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో షేక్ సఫ్దర్‌అలీ, ఏవో విజయ్‌కుమార్, ఏపీవో భాస్కర్‌రావు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో సర్పంచులు, కార్యదర్శులు మొక్కలు నాటారు. కన్నెపల్లి మండలంలో హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో రాధాకిషన్, ఎంపీవో సతీశ్ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాస్, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఓరియంట్ సిమెంట్ కంపెనీలో హరితోత్సవం**

కాసిపేట, జూన్ 19 : కాసిపేట మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓరియంట్ కంపెనీ మైన్స్ ఆవరణలో ఓరియంట్ కంపెనీ యూనిట్ హెడ్ ఎంపీ జ్యోషి, మైన్స్ హెడ్ ఎన్‌పీ సహారేలు ఫారెస్ట్ అధికారులు, కంపెనీ అధికారులు, కార్మికులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సంధర్బంగా ఓరియంట్ యూనిట్ హెడ్ మహేంద్ర ప్రతాప్ జ్యోషి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో అనీత, ఫారెస్ట్ అధికారులు, ఓరియంట్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

**సోమగూడెంలో..**

కాసిపేట, జూన్ 19 : సోమగూడెం భరత్ కాలనీ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ప్రమీలాగౌడ్ ఆధ్వర్యంలో హరితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజలింగు, నాయకులు చంద్రగౌడ్, టీపీ భార్గవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**నెన్నెల మండలంలో..**

నెన్నెల, జూన్ 19: మండలంలో మండల పరిషత్, తహసీల్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ శ్యామల మొక్కలు నాటారు. హరితహారంలో నాటిన మొక్కలకు కంచె ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నాటిన మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్యామ్ పటేల్, రేంజ్ అధికారి గోవింద్ చంద్, తహసీల్దార్ భూమేశ్వర్ మొక్కలు నాటారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఎంపీడీవో వరలక్ష్మి, ఏవో ప్రేమ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాగర్‌గౌడ్, నాయకులు రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, తిరుపతి, ఇందూరి రమేశ్, బత్తిని వెంకటేశ్, సర్పంచ్‌లు అధికారులు, అటవీ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



వేమనపల్లి : మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నెన్నెల : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ



బెల్లంపల్లి రూరల్ : తాళ్ల గురిజాల గ్రామంలో..

## విశ్వమానవుడు అంబేద్కర్



అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

తాండూర్, జూన్ 19 : అంబేద్కర్ ప్రజలందరికీ, ముఖ్యంగా అణగారిన వర్గాలకు దేవుడని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మండలంలోని మాదారం త్రీ ఇంక్లైన్ గ్రామంలో ఆదివారం రాత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ కలలుగన్న సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టి, అమలు చేస్తున్నదని తెలిపారు. నిమ్నజాతి వర్గాలు, నిరుపేదల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, సర్పంచ్ గాజుల సుజాత, ఎంపీటీసీ సిరంగి శంకర్, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు భీమాగౌడ్, బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, మాజీ ఎంపీటీసీ దూగుట శ్రీనివాస్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ సతీశ్, నేతకాని సంఘం మండల అధ్యక్షుడు గొర్లపల్లి విజయ్, ఎస్సీ సెల్ గ్రామ ప్రెసిడెంట్ కిరణ్, గ్రామ నేతకాని కుల అధ్యక్షుడు రాజం, నాయకులు గాజుల శ్రీనివాస్, సోషల్ మీడియా వారియర్ హనీఫ్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పాలిసెట్ కౌన్సెలింగ్



కౌన్సెలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

బెల్లంపల్లి, జూన్ 18: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని కౌన్సెలింగ్ కేంద్రంలో నిర్వహిస్తున్న పాలిసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ సోమవారం ముగిసింది. పాలిసెట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నిర్వహిస్తున్న ధ్రువీకరణ పత్రాల పరిశీలనలో మొత్తం 250 మంది విద్యార్థులు కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. నాలుగు రోజుల నుంచి నిర్వహిస్తున్న కౌన్సెలింగ్‌లో మొత్తం 1168 మంది ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. మొదటి రోజు ఈ నెల 16న 346,17న 351,18న 221 మంది అభ్యర్థులు కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. పాలిసెట్ ర్యాంకు ప్రాతిపదికన స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థుల ధృవీకరణ పత్రాలను అధికారులు పరిశీలించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఆప్షన్లకు తుది గడువు 21 వరకు, 25 వరకు విద్యార్థులకు సీట్లు కేటాయిస్తామని కౌన్సెలింగ్ కేంద్రం కో ఆర్డినేటర్ రవీందర్‌రెడ్డి వెల్లడించారు.

## చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

తాండూర్, జూన్ 19 : రెండున్నరేళ్లు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని మాదారం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌ల్లో బడి బాట కార్యక్రమాలు నిర్వహించారు. మాదారం అంగన్‌వాడీ సెంటర్–3లో నిర్వహించిన అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమంలో సూపర్‌వైజర్ మమత పాల్గొని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్ల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో టీచర్లు, ఆయాలు, కిశోర బాలికలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.



మాదారం అంగన్‌వాడీ సెంటర్‌లో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్